పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న అధికారులు

పండ్రాగస్టుకు పరేడ్ గ్రౌండ్ ముస్తాబు

జగిత్యాల కలెక్టరేట్, ఆగస్టు 14: జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గురువారం నిర్వహించే స్వాతంత్ర్య వేడుకలకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఉదయం పది గంటలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ జాతీయ జెండా ఆవిష్కరించనున్నారు. వేడుకల్లో భాగంగా పరేడ్ గ్రౌండ్‌లో ప్రధాన వేదికతో పాటు అతిథులు, ఆహ్వానితులు కూర్చుండేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. వివిధ ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ప్రదర్శన కోసం స్టాళ్లను ఏర్పాటు చేశారు.

నేడు నిర్వహించే కార్యక్రమాలు

ఉదయం పది గంటలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పతాకావిష్కరణ చేస్తారు. 10.05 నుంచి 10.10 గంటల వరకు పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, సందేశం ఇస్తారు. 10.25 నుంచి 10.30 గంటల వరకు స్వాతంత్ర్య సమర యోధులను సన్మానించి, సాంస్కృతిక కార్యక్రమాలను తిలకిస్తారు. అనంతరం వివిధ రంగాల్లో కృషి చేసిన వారికి ప్రశంసా పత్రాలు అందిస్తారు. స్టాల్స్ పరిశీలించి లబ్ధిదారులకు ఆస్తులు పంపిణీ చేస్తారు.

స్వాతంత్ర్య వేడుకలకు సర్వం సిద్ధం చేయాలి

మాట్లాడుతున్న కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల, ఆగస్టు 14: స్వాతంత్ర్య వేడుకలకు సర్వం సిద్ధం చేయాలని కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. పట్టణంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం స్వాతంత్ర్య వేడుకల ఏర్పాట్లపై జిల్లా స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులందరూ సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఉదయం 9 గంటలకు కలెక్టరేట్‌లో పతాకావిష్కరణ ఉంటుందని, అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జెండా ఎగురవేస్తారని పేర్కొన్నారు. పరేడ్ గ్రౌండ్‌లో అంబులెన్స్, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులు అందుబాటులో ఉండాలని వైద్యాధికారులను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం కలుగకుండా చూడాలని, ప్రొటోకాల్ ప్రకారం ప్రజాప్రతినిధులకు, అధికారులకు సీట్లు ఏర్పాట్లు చేయాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు రాంబాబు, గౌతమ్ రెడ్డి, కలెక్టరేట్ ఏవో హన్మంతరావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగా ర్యాలీ

మల్యాల/మారుతీనగర్/వెల్గటూర్, ఆగస్టు 14: మల్యాల మండల కేంద్రంతో పాటు ఎండపల్లి మండలం పాతగూడూర్‌లో బీజేపీ శ్రేణులు, మెట్‌పల్లిలో ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతిష్ఠాన్ ఖాదీ మేనేజర్ గుర్రాల మాధవ్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మల్యాలలో బీజేపీ నాయకులు శ్రవన్‌రెడ్డి, గాజుల మల్లేశం, సంగాని రవి, దొంతరవేని శేఖర్, సురేశ్, చక్రం గౌడ్, మెట్‌పల్లిలో ఖాదీ కార్మికులు, ఎండపల్లి మండలంలో బీజేపీ నాయకులు కొమ్ము రాంబాబు, రావు హనుమంతరావు, జక్కుల సాగర్, పొన్నం నరేశ్, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం

మల్యాల, ఆగస్టు 14: మల్యాలకు చెందిన కొండబత్తిని గంగుబాయి రక్తహీనతతో బాధపడుతూ జగిత్యాలలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతుండగా, అత్యవసరంగా 'ఏ' పాజిటివ్ రక్తం అవసరమైంది. దీంతో గంగుబాయి కుటుంబ సభ్యులు చిరంజీవి అభిమాన సంఘం నాయకుడు దూడం రామాంజనేయులును సంప్రదించారు. ఈ క్రమంలో ముత్యంపేటకు చెందిన గంగాధర్, శ్రీకాంత్‌తో రామాంజనేయులు రక్తదానం చేయించారు.

ఎల్వోసీ అందజేత

కథలాపూర్, ఆగస్టు 14: తుర్తి గ్రామానికి చెందిన జాప నడిపి మల్లేశం అనారోగ్యంతో బాధపడుతుండగా, చికిత్స కోసం రూ. లక్షా 25 వేల ఎల్వోసీ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మంజూరు చేయించినట్లు కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు తెలిపారు. ఈ మేరకు బుధవారం మల్లేశం కుటుంబసభ్యులకు ఎల్వోసీ అందజేశారు.

వైద్య శిబిరం

మల్లాపూర్, ఆగస్టు 14: సిరిపూర్‌లో వైద్యాధికారి వాహిని ఆధ్వర్యంలో బుధవారం వైద్య శిబిరం నిర్వహించారు. 62 మంది గ్రామస్తులకు వివిధ పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. గ్రామంలో డెంగ్యూ బారిన పడిన వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో సీహెచ్‌వో రాంమోహన్, హెచ్ఈవో వేణురావు, సూపర్‌వైజర్ ప్రభావతి, ఏఎన్ఎం రబీయా, ల్యాబ్‌టెక్నీషియన్ ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్, ఆగస్టు 14: లక్ష్మీదేవిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో కార్యదర్శి సర్వశ్రేష్ఠ, యువజన కాంగ్రెస్ నాయకుడు రంజిత్, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
WANTED HEALTH CARE REAL ESTATE TO-LET BUSINESS EDUCATION

స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

★కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రజలకు, మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. HTR కిసాన్ అగ్రిమాల్, వెంకట్రావుపల్లి, మం॥ బోయినపల్లి, జి॥ రాజన్న సిరిసిల్ల. సెల్: 9866115064.
NTK-000

PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.
NT- 326217

CHANGE OF NAME

★I Silam Bhagya Laxmi, R/o. 2-1-39, Jagtial, TG, Have changed my name as SHEELAM BHAGYAMMA W/o. SHEELAM GANGARAM.
TTK-0000

★I, Silam Gangadhar, R/o. 2-4-69, Jagtial, TG, Have changed my name as SHEELAM GANGADHAR S/o. SHEELAM GANGARAM.
TTK-0000

★I, Silam Jamuna, R/o. 2-4-69, Jagtial, TG, Have changed my name as SHEELAM JAMUNA W/o. GANGADHAR.
TTK-0000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి



కోరుట్ల: లబ్ధిదారుకు సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

కోరుట్ల, ఆగస్టు 14: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. పట్టణంలో 41 మందికి సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ. 4 లక్షల 36 వేల 400 ఆర్థిక సాయం మంజూరైంది. కాగా, బుధవారం ఎమ్మెల్యే లబ్ధిదారుల ఇండ్లకు వెళ్లి చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీఎంఆర్ఎఫ్ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించడం అభినందనీయమని, సాయాన్ని మరింత పెంచాలని పేర్కొన్నారు. ప్రజలకు సమస్యలుంటే నేరుగా తనను కలువాలని, పరిష్కరిస్తానని తెలిపారు. అంతకుముందు పట్టణంలో పలువురు అనారోగ్య సమస్యలతో బాధపడుతుండగా ఎమ్మెల్యే సంజయ్ వారిని పరీక్షించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ మైనార్టీ అధ్యక్షుడు ఫహీమ్, నాయకులు అన్వర్, కాశిరెడ్డి మోహన్‌రెడ్డి, అతిక్, భాస్కర్‌రెడ్డి, అమేర్, గంగాధర్, నగేశ్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్, ఆగస్టు 14: మండలంలోని రాఘవపేట, నడికుడ, మొగిలిపేట, ఓబులాపూర్, సంగెం-శ్రీరాంపూర్, కొత్తదాంరాజ్‌పల్లి, పాతదాంరాజ్‌పల్లి, వాల్గొండ గ్రామాల్లో 38 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సందిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్‌విండో మాజీ చైర్మన్ కాటిపల్లి ఆదిరెడ్డి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి ఖాదీ అభివృద్ధే ధ్యేయం

మారుతీనగర్, ఆగస్టు 14: మెట్‌పల్లి ఖాదీ అభివృద్ధే ధ్యేయమని ఖాదీ చైర్మన్ కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు పేర్కొన్నారు. మెట్‌పల్లి ఖాదీలో ఏర్పాటు చేసిన డైయింగ్ మిషన్ (రంగులు అద్దె)ను బుధవారం ఆయన ప్రారంభించారు. ఖాదీ వస్త్రాగార్‌లో ఉత్పత్తి అయిన చద్దర్లు, వస్త్రాల నాణ్యతను పరిశీలించారు. ఖాదీ మేనేజర్ గుర్రాల మాదవ్, అల్లె గోపీ, బాలరాజ్, ప్రకాశ్, వెంకటేశ్వర్లు, పద్మ, అశోక్, రాజేందర్, రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

గంగనాల కాలువకు తూము ఏర్పాటు చేయాలి

ఇబ్రహీంపట్నం, ఆగస్టు, 14: గంగనాల కాలువకు తూము ఏర్పాటు చేసి, నీటిని విడుదల చేసేలా చూడాలని వేములకుర్తి బీజేపీ నాయకులు బుధవారం ఎంపీ అర్వింద్‌కు వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో వెంకటస్వామి, శ్రీనివాస్, రమేశ్, గణేశ్, రాజేశ్ తదితరులున్నారు.

ఆర్యవైశ్య సంఘ భవనం ప్రారంభం

జగిత్యాల, ఆగస్టు 14: జిల్లా కేంద్రంలోని 46వ వార్డు (రాంబజార్)లో నిర్మించిన ఆర్యవైశ్య సంఘ భవనాన్ని నిజామాబాద్ ఎంపీ అర్వింద్, జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి ప్రారంభించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ బొడ్ల జగదీశ్, సంఘం అధ్యక్షుడు మంచాల కృష్ణ, గౌరవాధ్యక్షుడు ఎర్రవెల్లి సురేశ్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సంఘ సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

బాలుడి అక్కకు నోట్‌బుక్స్ అందజేస్తున్న ఎస్పీ అశోక్‌కుమార్

కిడ్నాపైన బాలుడి కథ సుఖాంతం

- తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన ఎస్పీ అశోక్‌కుమార్

మెట్‌పల్లి, ఆగస్టు 14: పట్టణంలో కలకలం రేపిన రెండేళ్ల బాలుడి కిడ్నాప్ కథ సుఖాంతమైంది. బాలుడిని సురక్షితంగా తల్లిదండ్రులకు పోలీసులకు అప్పగించారు. మెట్‌పల్లి డీఎస్పీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ అశోక్‌కుమార్ వివరాలు వెల్లడించారు. పట్టణంలోని దుబ్బవాడలో మంగళవారం సాయంత్రం బాలుడు తన అక్కతో కలిసి రహదారిపై ఉండగా మాస్క్ ధరించిన గుర్తు తెలియని వ్యక్తి పల్సర్ బైక్‌పై వచ్చాడు. దుకాణంలో ఏదైనా కొనుక్కొని తినుమని బాలుడి అక్కకు రూ. 20 ఇచ్చి పంపించాడు. వెంటనే బాలుడిని తన బైకుపై ఎక్కించుకుని పారిపోయాడు. దుకాణానికి వెళ్లి తిరిగి రాగానే తన తమ్ముడు కనిపించపోవడంతో పరుగెత్తుకొని వెళ్లి తల్లిదండ్రులకు చెప్పింది. డయల్ 100కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. బాలుడి కిడ్నాప్‌ను తీవ్రంగా పరిగణించిన జిల్లా ఎస్పీ రంగంలోకి దిగారు. మెట్‌పల్లి, కోరుట్ల, సీసీఎస్ సీఐలు నిరంజన్‌రెడ్డి, సురేశ్‌బాబు, లక్ష్మీనారాయణ, ఇబ్రహీంపట్నం, మెట్‌పల్లి, మల్లాపూర్ ఎస్ఐలు అనిల్, చిరంజీవి, రాజు, కిరణ్‌కుమార్ నేతృత్వంలో ఏర్పడిన ఆరు బృందాలు బాలుడి కోసం తీవ్రంగా గాలించారు. ఈ క్రమంలో బుధవారం మధ్యాహ్నం మెట్‌పల్లి శివారులోని వెంకట్రావుపేట సమీపంలో బైక్‌పై బాలుడితో వెళ్తున్న వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించడంతో పోలీసులు వెంబడించి పట్టుకున్నారు. బాలుడిని సురక్షితంగా తమ ఆధీనంలోకి తీసుకున్నారు. నిందితుడు ఇబ్రహీంపట్నం మండలం అమ్మక్కపేటకు చెందిన ఇస్లావత్ నాగేశ్‌గా గుర్తించారు. బైక్‌తో సహా నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించారు. కొన్ని గంటల వ్యవధిలో కిడ్నాప్‌ను ఛేదించిన పోలీసులను ఎస్పీ అభినందించారు. అలాగే, ఎస్పీ చేతుల మీదుగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్టు తరపున పిల్లలకు బట్టలు, చెప్పులు, ఇతరాత్ర రూ. 5 వేలు విలువ చేసే వస్తువులను అందజేశారు. కార్యక్రమంలో డీఎస్పీ ఉమామహేశ్వర్‌రావు, సీఐలు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తప్పిపోయిన చిన్నారిని చేరదీసిన పోలీసులు

పోలీసుల సంరక్షణలో ఉన్న చిన్నారి

జగిత్యాల కలెక్టరేట్, ఆగస్టు 14: జగిత్యాల కొత్త బస్టాండ్‌లో 4-5 సంవత్సరాల వయసు గల చిన్నారి తల్లిదండ్రుల నుంచి తప్పిపోయి ఏడుస్తుండగా పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చినట్లు సీఐ వేణుగోపాల్ తెలిపారు. తల్లిదండ్రులు, పాప సంబంధీకులు వచ్చి తీసుకెళ్లాలని పేర్కొన్నారు.

గురుకులంలో విద్యార్థి తల్లికి పూనకం

మెట్‌పల్లి రూరల్, ఆగస్టు 14: మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ బాలుర గురుకుల సంక్షేమ పాఠశాలలో ఓ విద్యార్థి తల్లి పూనకంతో ఊగిపోయింది. ఇటీవల గురుకులంలో జరిగిన వరుస ఘటనల్లో ఇద్దరు విద్యార్థులు మృతి చెందగా, మంగళవారం పాఠశాలలో పరిస్థితులను పరిశీలిచేందుకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి వచ్చిన విషయం తెలిసిందే. ఓవైపు వీరంతా పాఠశాల ఆవరణను పరిశీలిస్తుండగా, మరోవైపు గురుకులంలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి కౌశిక్ తల్లి కృష్ణవేణికి పూనకం వచ్చింది. 'గురుకులంలో మల్లన్న గుడి నిర్మించి, నిత్య పూజలు చేస్తేనే తాను శాంతిస్తానంటూ' పొర్లుదండాలు పెట్టింది. దీంతో ఈ ఘటన అక్కడ చర్చనీయాంశమైంది.

క్రీడలు స్నేహ సంబంధాలను పెంపొందిస్తాయి

మెట్‌పల్లి, ఆగస్టు 14: క్రీడలు మానసికోల్లాసం, శరీరదృఢత్వంతో పాటు స్నేహ సంబంధాలను పెంపొందిస్తాయని మెట్‌పల్లి సీనియర్ సివిల్ కోర్టు జడ్జి ప్రసాద్ పేర్కొన్నారు. పట్టణంలోని మినీ స్టేడియంలో బుధవారం ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించి, మాట్లాడారు. ఈ పోటీల్లో జూనియర్ సివిల్ కోర్టు జడ్జి అరుణ్‌కుమార్ జట్టు విజేతగా నిలువగా, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి జట్టు రన్నరప్‌గా నిలిచింది. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తునికి వేణుగోపాల్, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

వనమహోత్సవం

కోరుట్ల, ఆగస్టు 14: పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో బుధవారం వనమహోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా ఇంటర్ విద్యాధికారి వెంకటేశ్వర్లు హాజరై కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఇక్కడ ప్రిన్సిపాల్ గౌసూర్ రహ్మాన్, ఎన్ఎస్ఎస్ పీవో గంగాప్రసాద్, అధ్యాపకులు నటరాజన్, హబీబ్, ఇమ్రాన్‌ఖాన్, శ్రీనివాస్, మొయి జొద్దీన్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఉన్నారు.

విభజన గాయాల స్మారక దినం

మెట్‌పల్లి, ఆగస్టు 14: పట్టణంలోని నరేందర్‌రెడ్డి గార్డెన్స్‌లో బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో విభజన గాయాల స్మారక దినం నిర్వహించారు. ముఖ్య అతిథిగా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ హాజరై పలువురు వక్తలను శాలువాలతో సత్కరించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణరావు, నాయకులు సుఖేందర్‌గౌడ్, వడ్డెపల్లి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల విగ్రహ ప్రతిష్ఠాపన

కథలాపూర్, ఆగస్టు 14: మండల కేంద్రంలో సీతారాముల విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు కంటె నీరజ, సత్యనారాయణ, నాగేశ్వర్‌రావు, శంకర్, సంజీవ్‌రెడ్డి, అశోక్, సంతోష్ పాల్గొన్నారు.

'మహిళా శక్తి' లబ్ధిదారులకు శిక్షణ

కథలాపూర్, ఆగస్టు 14: మండల కేంద్రంలో 'మహిళా శక్తి' పథకం లబ్ధిదారులకు బుధవారం సెర్ప్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. పెరటి కోళ్ల పెంపకం, పాడి యూనిట్ల ఎంపికపై లబ్ధిదారులకు అధికారులు అవగాహన కల్పించారు. ఏపీఎం నరహరి, పశు వైద్యాధికారులు శ్రీనివాస్, దివ్యశ్రీ, సీసీలు అంజయ్య, విజయనిర్మల, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినులను పరామర్శించిన ఎమ్మెల్యే

జగిత్యాల అర్బన్, ఆగస్టు 14: గొల్లపెల్లి మహాత్మా జ్యోతిబా పూలే హాస్టల్ విద్యార్థినులు అస్వస్థతకు గురై జగిత్యాల ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్నారు. విద్యార్థినులను బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత పరామర్శించారు. వారి వెంట బీఆర్ఎస్ జగిత్యాల పట్టణ నాయకులు, తదితరులున్నారు.

మహిళా సమాఖ్యకు ఉత్తమ అవార్డు

మెట్‌పల్లి, ఆగస్టు 14: స్త్రీనిధి రుణాల లక్ష్యసాధనలో ఉత్తమ పనితీరుకు గానూ మెట్‌పల్లి పట్టణ మహిళా సమాఖ్య(టీఎల్ఎఫ్)కు రాష్ట్ర స్థాయిలో అవార్డు వరించిన విషయం తెలిసిందే. రాజేంద్రనగర్‌లోని జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆవరణలో జరిగిన రాష్ట్ర స్థాయి స్త్రీ నిధి మహిళా సమాఖ్య ప్రతినిధుల సమావేశంలో మంత్రి సీతక్క చేతుల మీదుగా పట్టణ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మి, మెప్మా ఏవో శ్రీనివాస్‌గౌడ్, టీఎంసీ శివకుమార్‌కు జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందజేశారు.

మంత్రి సీతక్క చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న లక్ష్మి

నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం

జగిత్యాల, ఆగస్టు 14: నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని పొన్నాల గార్డెన్‌లో జగిత్యాల పట్టణం, అర్బన్ మండలానికి చెందిన 243 మంది లబ్ధిదారులకు బుధవారం ఆయన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి-లక్ష్మణ్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఏఎంసీ మాజీ చైర్మన్ దామోదర్‌రావు, మైనార్టీ నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు అండగా ఉంటా:ఎంపీ

జగిత్యాల, ఆగస్టు 12: జగిత్యాల జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు వచ్చేవరకు వెన్నంటే ఉంటానని ఎంపీ ధర్మపురి అర్వింద్ పేర్కొన్నారు. పట్టణంలో జర్నలిస్టులు చేపట్టిన దీక్షకు బుధవారం ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇవ్వడానికి బీజేపీ కట్టుబడి ఉందని, తాను వ్యక్తిగతంగా సీఎంను కలిసి విజ్ఞప్తి చేయడంతో పాటు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ద్వారా కూడా ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీ అర్వింద్ కలెక్టర్ సత్యప్రసాద్‌ను కలిసి జర్నలిస్టుల సమస్యను పరిష్కరించాలని సూచించారు. ఆయన వెంట బీజేపీ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కృష్ణహరి తదితరులున్నారు. కాగా, జర్నలిస్టులు దీక్షా స్థలంలో వంటావార్పు నిర్వహించారు.

పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యా, ఆగస్టు 14: న్యాక్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ, ఉపాధి కల్పనకు సంబంధించిన పోస్టర్‌ను సమీకృత కలెక్టరేట్‌లో కలెక్టర్ సత్యప్రసాద్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ రమేశ్, న్యాక్ శిక్షణ కేంద్రం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

జగిత్యాల టౌన్, ఆగస్టు 14: తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకొని బుధవారం విద్యార్థులకు వ్యాసరచన, క్రీడా పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ బహుమతులు అందించారు. విశ్వనాథం, విజయ్, హన్మంత్‌రెడ్డి, ఎండీ యాకూబ్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు జాతీయ జెండా అందజేత

జగిత్యాల టవర్ సర్కిల్, ఆగస్టు 14: హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్‌కు అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆఫీసర్ కిరణ్ రెడ్డి, తపాలా అధికారులు జాతీయ జెండాను అందజేశారు. వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, పోస్ట్‌మాస్టర్ హనుమాండ్లు, పోస్ట్‌మెన్ రమేశ్, మెయిల్ ఓవర్సీస్ గోపీ పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు కాలువలో పడి రైతు మృతి

మేడిపల్లి, ఆగస్టు 14: కాలువ నుంచి బిందెతో నీళ్లు తోడుతుండగా ప్రమాదవశాత్తు జారి చెట్ల పొదలపై పడడంతో గాయాలై రైతు మృతి చెందిన ఘటన బుధవారం మేడిపల్లిలో జరిగింది. పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎండీ ఇలియాజ్ అహ్మద్ తెలిపిన వివరాల ప్రకారం.. మేడిపల్లికి చెందిన వేములవాడ భీమయ్య (65) పొలం వద్దకు వెళ్లాడు. ఎస్సారెస్పీ కాలువలో పెట్టిన తన కరెంట్ మోటర్ ఆన్ చేయడానికి పక్కనే గల మరో కాలువ నుంచి బిందెకు తాడు కట్టి నీళ్లు తీసుకువచ్చి పైపులో పోస్తున్నాడు. ఈ క్రమంలో భీమయ్య బిందెతో నీళ్లు తోడుతుండగా ప్రమాదవశాత్తు జారి కాలువలోని చెట్ల పొదలపై పడడంతో గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి మృతదేహాన్ని పరిశీలించారు. పోస్టుమార్టం కోసం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. భీమయ్య భార్య రాజనర్సు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎండీ ఇలియాజ్ అహ్మద్ తెలిపారు.

వసతి గృహాలను పరిశుభ్రంగా ఉంచాలి

గొల్లపల్లి, ఆగస్టు 14: వసతి గృహాల్లో తరగతి, వంట గదులతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ శ్రీనివాస్ సూచించారు. మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల, వసతి గృహాన్ని బుధవారం ఆయన సందర్శించారు. వసతి గృహం, వంటశాలను పరిశీలించి, ఉపాధ్యాయులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. విద్యార్థులకు వేడ